

గోకుల్ తండాలో నేషనల్ హెల్త్ టీమ్ సర్వే

రామారెడ్డి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని గోకుల్ తండాలో ఎన్‌వీబీడీసీపీ సర్వేను జాతీయ వైద్య ఆరోగ్యశాఖ బృందం సభ్యుడు శ్రీనివాస్ అరిగత్తు మంగళవారం ప్రత్యేక టీమ్‌గా ఏర్పడి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు అధికారులు సిబ్బంది ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు. గతంలో మలేరియా డెంగీ వ్యాధుల బారిన పడిన వారి ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సిబ్బంది శ్రీనివాస్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ సంజు జార్జి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు..

అర్హులకు అందేనా?



గ్రామసభలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

- జిల్లా వ్యాప్తంగా మొదలైన గ్రామసభలు
- మున్సిపాలిటీల్లో వార్డు సభలు ప్రారంభం
- పలుచోట్ల అధికారులను నిలదీసిన ప్రజలు
- గౌరారంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని బహిష్కరిస్తూ తీర్మానం
- నాలుగు పథకాలపై అర్హుల ఎంపిక షురూ
- భిక్కనూరు, దోమకొండలో గ్రామ సభలను పరిశీలించిన కలెక్టర్
- గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ లాంటి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయో లేదోనని సర్వత్రా ఆందోళన నెలకొంటుంది. తాజాగా రాష్ట్రప్రభుత్వం ఈ నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు గ్రామగ్రామానా వార్డుసభలు నిర్వహిస్తుండడంతో ఆ సభల్లో అధికారులను, సిబ్బందిని ప్రజలు నిలదీస్తుండడం బట్టిచూస్తే పథకాల అమలులో గందరగోళం నెలకొంటున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా సభలను నిర్వహిస్తున్నారు. నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన జాబితాను ఎంపిక చేయడం, పథకాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆయా పథకాలపై గ్రామసభల్లో పథకాలను వివరిస్తున్నారు. భిక్కనూరు, దోమకొండలో నిర్వహించిన గ్రామసభల్లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొనగా జుక్కల్‌లో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, కామారెడ్డి మున్సిపల్‌లో చైర్‌పర్సన్ ఇందుప్రియ, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జుక్కల్ మండలం చిన్నగుల్లా, పెద్దగుల్లాలో అదనపు కలెక్టర్ విక్టర్ హాజరై పథకాలపై ప్రజలకు వివరించారు.

ప్రారంభమైన గ్రామ, వార్డు సభలు

జిల్లాలోని 25 మండలాల పరిధిలో 535 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో వార్డు సభలు ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో నాలుగు పథకాలకు సంబంధించి పంచాయతీ, రెవెన్యూ, పౌర సరఫరాల, వ్యవసాయశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని త్వరలో అమలయ్యే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పథకాలపై వివరిస్తూ అర్హులైన వారి వివరాలను సేకరించారు. అదేవిధంగా ఇంతకు ముందు దరఖాస్తులు చేసుకోకుండా అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ గ్రామసభలు ఈనెల 24 వరకు కొనసాగనున్నాయి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 49 వార్డుల్లో, బాన్సువాడలోని 19వార్డుల్లో, ఎల్లారెడ్డిలోని 12వార్డుల్లో ఆయా మున్సిపల్‌శాఖ సిబ్బంది వార్డు సభలను నిర్వహిస్తున్నారు. ఈ గ్రామసభల్లో ప్రజల నుంచి ఎక్కువగానే ఫిర్యాదులు, దరఖాస్తులు ఆయా పథకాలపై వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పలుచోట్ల నిలదీతలు.. తలలు పట్టుకుంటున్న అధికారులు

ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలపై జిల్లాలోని ఆయా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లోని సభలు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ నాలుగు పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేపట్టి అర్హులైన వారితో ఓ జాబితాను తయారు చేశారు. ఈ జాబితా ఆధారంగా గ్రామసభల్లో పథకాలపై అధికారులు, సిబ్బంది వివరిస్తున్నారు. అయితే ప్రభుత్వం నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన వారి జాబితాను విడుదల చేయడంతో ఆ జాబితాలో తమ పేర్లు లేవని పలువురు లబ్ధిదారులు ఆందోళనకు దిగుతున్నారు. గ్రామ సభల్లో ఆయా అధికారులను సిబ్బందిని నిలదీస్తున్నారు. భిక్కనూరు మండలంలోని భిక్కనూరు, పెద్దమల్లారెడ్డి, రామేశ్వర్‌పల్లి తదితర గ్రామాల్లో రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు లేవని రైతు భరోసాకు తమను ఎంపిక చేయలేదని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా సర్వేకు రాలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులైనప్పటికీ జాబితాలో తమకు చోటు కల్పించలేదని పలువురు నిలదీశారు. గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కేవలం 16 మందిని గుర్తించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆ పథకాన్ని పునఃసమీక్షించాలని గ్రామసభను తిరస్కరిస్తూ తీర్మానం చేశారు. గ్రామసభల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు కష్టంగా మారుతోంది.



గ్రామసభలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సబ్‌స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఒక్కసారిగా చెలరేగిన మంటలు
- రూ. కోట్లల్లో ఆస్తి నష్టం

కామారెడ్డి టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డిలోని సిరిసిల్లా రోడ్డులో గల 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్యలతో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఆ తర్వాత ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి ఆయిల్ లీక్ అవుతూ మంటలు మరింత చెలరేగుతూ వచ్చాయి. దీంతో సబ్‌స్టేషన్‌లో ఉన్న ఆపరేటర్‌తో పాటు అక్కడే ఉన్న స్థానికులు, వాహనదారులు ఒక్కసారిగా పరుగులు తీసి విషయాన్ని వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు తెలిపారు. అధికారులతో పాటు పోలీసులు, అగ్ని మాపకశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలికి చేరుకొని ఐదు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను ఆర్పివేశారు. సబ్‌స్టేషన్ పక్కనే ఓవైపు రైస్‌మిల్లు ఉండడం, మరో వైపు పార్కు ఉండడంతో మంటలు విస్తరించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ప్రమాదంలో సబ్‌స్టేషన్‌లో రూ. కోట్లల్లో విలువ చేసే పరికరాల నష్టం జరిగిందని ట్రాన్స్‌కో అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కాగా.. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయమై అధికారులు విచారణ జరుపుతున్నారు.



కామారెడ్డి సబ్‌స్టేషన్‌లో భారీగా ఎగిసిపడుతున్న మంటలు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- భిక్కనూరు మండలంలోని పలు గ్రామాల్లో రసాభాస
- అన్నిగ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ

భిక్కనూరు/దోమకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నూతన రేషన్‌కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా అర్హుల ఎంపిక నిమిత్తం, నూతన దరఖాస్తుల స్వీకరణకు మంగళవారం చేపట్టిన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా భిక్కనూరు మండలంలోని బాగిర్తిపల్లి, దోమకొండ మండలంలోని లింగుపల్లి గ్రామాల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూములకు రైతుభరోసా ఇవ్వడం జరుగుతుందని, భూమిలేని పేదలకు ఉపాధిహామీ కార్డు కలిగి ఉండి కనీసం 2023-24లో 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వస్తుందన్నారు. కొత్త రేషన్‌కార్డులకు అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు వచ్చిన దరఖాస్తులపై విచారణ చేస్తామన్నారు. తప్పకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాగా భిక్కనూరు మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు రసాభాసగా జరిగాయి. మండలంలోని చాలా గ్రామాల్లో అర్హులకు కాకుండా అనర్హులకే ఎక్కువగా లబ్ధి చేకూరిందని ఆరోపిస్తూ గ్రామసభలకు వచ్చిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులను ఈ నాలుగు పథకాల నుంచి తొలగించి అర్హులను గుర్తించి అర్హులకు అందజేయాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, గ్రామస్థులు కాని వారికి రేషన్‌కార్డుల అర్హుల జాబితాలో పేర్లు వచ్చాయని, వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల జాబితాలో, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకే కుటుంబంలో ఇద్దరికి, ముగ్గురికి రావడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అన్ని గ్రామాల్లో అధికారులు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయగా ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి రజిత, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దోమకొండలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, తహసీల్దార్ సంజయ్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ బాలక్రిష్ణ, నాయాబ్ తహసీల్దార్ రేఖ, ఏవో మణిదీపిక, ఏపీవో రజని, కార్యదర్శి స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

పాక్షికంగా కాలిన చెట్లకు నీరు పోసి బతికిస్తాం

జిల్లా హార్టికల్చర్ అధికారిణి జ్యోతి

నాగిరెడ్డిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): సోమవారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురైన మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ ఉద్యానవన క్షేత్రాన్ని మంగళవారం జిల్లా హార్టికల్చర్ అధికారిని జ్యోతి పరిశీలించారు. క్షేత్రంలో జరిగిన అగ్నిప్రమాదం గురించి స్థానిక అధికారి కమలాకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రం బయట నుంచి మంటలు ఉద్యాన క్షేత్రంలోకి ప్రమాదవశాత్తు రావడంతో అగ్నిప్రమాదం జరిగిందన్నారు. పాక్షికంగా కాలిన మామిడి తోటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం వల్ల మామిడి తోటలో ఉన్న కేవలం 35 మామిడి చెట్లు పాక్షికంగా కాలాయని, వీటికి నీటిని అందించి బతికిస్తామన్నారు. క్షేత్రంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఎలాంటి నష్టం జరగలేదని ఆమె తెలిపారు. మాల్‌తుమ్మెద ఉద్యానవన క్షేత్రం అభివృద్ధి గురించి ఆమె మాట్లాడుతూ ఈ ఉద్యానవన క్షేత్రం అభివృద్ధికి ఎలాంటి నిధులు లేవని, నీటి సౌకర్యం లేదని ఆమె తెలిపారు. క్షేత్రంలో వివిధ పండ్ల తోటల పెంపకానికి నీటి సౌకర్యం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఈ క్షేత్రంలోని నీళ్లలో లవణ శాతం అత్యధికంగా ఉందని ఆమె తెలిపారు. నీటిలో లవణ శాతం ఒకటి కంటే తక్కువ ఉండాలని, ఇక్కడి బోరు బావుల్లోని నీటిలో లవణ శాతం నాలుగు శాతానికి పైన ఉందని దీంతో చెట్లు పెరిగేందుకు అవకాశం లేదన్నారు. ఈ క్షేత్రంలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి, ఈ ఉద్యాన వన క్షేత్రం అభివృద్ధి గురించి రాష్ట్ర ఉద్యానవన శాఖ కమిషనర్‌కు నివేదికను సమర్పిస్తామని ఆమె తెలిపారు.



అగ్నిప్రమాదం వల్ల కాలిన మామిడి తోటను పరిశీలిస్తున్న జిల్లా హార్టికల్చర్ అధికారిణి జ్యోతి

ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు జిల్లా రైతులు ముందుకు రావాలని జిల్లా హార్టికల్చర్ అధికారిణి జ్యోతి కోరారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో రెండు వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 657 ఎకరాల్లో పంటల సాగుకు మంజూరు లభించిందని అందులో 344 ఎకరాల్లో మొక్కలు నాటినట్టు ఆమె తెలిపారు. జిల్లాలో 3,500 ఎకరాల్లో చెరుకు పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వ రాయితీపైన డ్రిప్ అందించే లక్ష్యం ఉందన్నారు. ఇప్పటి వరకు 1100 ఎకరాలకు డ్రిప్ అందించినట్టు ఆమె తెలిపారు. అలాగే జిల్లాలో కూరగాయల సాగు కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు వందల ఎకరాలకు డ్రిప్ ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యానవన క్షేత్రం హార్టికల్చర్ అధికారి కమలాకర్‌రెడ్డి, కామారెడ్డి హార్టికల్చర్ అధికారి రామకృష్ణ, సదాశివనగర్ హార్టికల్చర్ అధికారి హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

కామారెడ్డిని రూ.6 కోట్లతో అభివృద్ధి చేశాం

- మరో రూ.25 కోట్లకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం
- ప్రస్తుతం రూ.93 కోట్లతో అమృత్ పథకం కింద మంచినీటి పనులు కొనసాగుతున్నాయి
- పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి
- మున్సిపల్ ఆదాయాన్ని రూ.13 కోట్లకు పెంచాం
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కామారెడ్డి, జనవరి 21(ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టి తక్కువ సమయంలోనైన 9 నెలల్లో పట్టణంలో రూ.6 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ సహకారంతో కామారెడ్డి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కామారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేయడమే తమ ధ్యేయమన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్‌స్కీం కింద రూ.93 కోట్లతో కామారెడ్డిలో తాగునీటి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ మేరకు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చైర్‌పర్సన్ కామారెడ్డిలో జరిగిన పలు అభివృద్ధి పనులపై వివరించారు.

ఆంధ్రజ్యోతి : చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు?

చైర్‌పర్సన్ : కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి 9 నెలలు అవుతుంది. ఈ తక్కువ సమయంలో రూ.6 కోట్లకుపైగా పలు అభివృద్ధి పనులు చేశాం. తాను బాధ్యతలు చేపట్టినప్పుడు పట్టణంలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉండేది. ఎండాకాలం కావడంతో సమస్య మరింత జఠిలమైంది. సుమారు రూ.1కోటితో ఆయా వార్డుల్లో బోర్లు వేయించడం, వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేశాం. గణేష్ ఉత్సవాలకు రూ.20లక్షల వరకు పలు అభివృద్ధి పనులకు ఖర్చు చేశాం. బతుకమ్మ ఉత్సవాలకు రూ.6లక్షలు, 18,43 వార్డులతో పాటు మరికొన్ని వార్డుల్లో డ్రైనేజీ సమస్య తీర్చేందుకు రూ.6లక్షలు, డంపింగ్ యార్డు వద్ద పలు అభివృద్ధి పనులకు రూ.10లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : కామారెడ్డిలో తాగునీటి కోసం శాశ్వత పరిష్కారానికి ఏం చర్యలు తీసుకున్నారు?

చైర్‌పర్సన్: కామారెడ్డి మున్సిపాలిటీలో ప్రధాన సమస్య తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. ఎండాకాలం వచ్చిందంటే పట్టణ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ పరంగా ఈ సమస్యను పరిష్కరించేందుకు పూర్తిఏర్పాట్లు చేస్తు వస్తున్నాం. శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్ పథకం కింద రూ.93 కోట్లతో గోదావరి జలాలను కామారెడ్డికి తరలించేందుకు పనులు కొనసాగుతున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కామారెడ్డి పట్టణం వరకు ఈ పైప్‌లైన్ పనులు దాదాపు 60 శాతం పూర్తయ్యాయి. సంవత్సర కాలంలో ఈ

(మిగతా 8వ పేజీలో)

మోడల్ పాఠశాల తనిఖీ



నవీపేట హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నవీపేట్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు గదులను పరిశీలించారు. పాఠశాలలోని బాలికల హాస్టల్‌లో వంట గదిని పరిశీలించారు. స్టాక్ వివరాలను పరిశీలించి కేర్ టేకర్ నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం విద్యార్థులకు అందించవలసిన మెనూలో క్యారెట్, ఎగ్స్ అందించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్‌గోడ మీద పాత మెనూ చార్ట్ ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ కవితకు షోకాజు నోటీసు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్,ఎంఈవో అశోక్‌తదితరులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోధన్ రూరల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు తహసీల్దార్ విఠల్ తెలిపారు. సోమవారం రాత్రి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించామన్నారు. ట్రాక్టర్‌లను పట్టుకుని మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. పట్టణం, మండలంలో ట్రాక్టర్ల యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయవద్దని పేర్కొన్నారు. లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

అర్మూర్‌రూరల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్, ఫత్తేపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మండల విద్యాధికారి రాజగంగారాం మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన పనితీరును పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గమనించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు.

24న బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

మాక్లూర్, జనవరి21(ఆంధ్రజ్యోతి): రైతాంగ సమస్యల పరిష్కారానికై ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ఈనెల 24న జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బస్సి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి శంకర్, పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు

బిచ్కుంద, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను అందరం ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మున్నూరుకాపుసంఘంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్డుభద్రతమసోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్ట నివారణకై ప్రభుత్వం పోలీసుశాఖ ఎన్నో నిబంధనలు అమలుచేస్తున్న వాహనదారులు నిర్లక్ష్యధోరణి వహించడం సరైందని అన్నారు. ప్రజానాయకుల వాహనాలపై ట్రాఫిక్ ఛానల్ ఉన్నట్లయితే వాటిని ఎప్పటికప్పుడు చెల్లించి ఇతరులకు ఆదర్శంగానిలవాలని స్థానికఎన్నికల ప్రకటనలలోపుచెల్లించని ప్రజానాయకులకు అవకాశం ఇవ్వనన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీటీఓ శ్రీనివాస్‌రెడ్డి, బిచ్కుంద సీఐ నరేష్, ఎస్‌ఐ పాల్గొన్నారు.

బోధన్ రూరల్: విద్యార్థులు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని విజయసాయి పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ప్రిన్సిపాల్ క్రిష్ణ మోహన్, అయ్యార్ చక్రవర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు సరైన న్యాయం చేయాలి

కామారెడ్డిటౌన్,జనవరి 21(ఆంధ్రజ్యోతి):ఆశావర్కర్లకు సరైన న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆశావర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. పోలీసులు వారిని అడ్డుకుని కొందరిని మాత్రమే లోపలికి అనుమతించడంతో కలెక్టర్ ఏవో అఫ్మాద్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశ్రీ, పల్లవి, మంజుల,విజయ,పుష్ప,పద్మ పాల్గొన్నారు.

ఎన్నికల గెలుపులో భాగస్వాములు కావాలి

తాడ్వాయి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలంలో ఎండ్రియాల్ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు షౌకత్‌అలీ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సంజీవ్, సొసైటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యామ్‌రావు, తాడ్వాయి మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సమన్వయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, సుధాకర్‌రావు, యూత్ అధ్యక్షుడు రామస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీటీఎస్ వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి

దోమకొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో గల బీటీఎస్ చౌరస్తా వద్ద బస్టాండ్‌లో విద్యుత్ దీపాలు లేకపోవడంతో చీకటిగా ఉంటుందని మంగళవారం లింగుపల్లి గ్రామానికి వచ్చిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. నేషనల్ హైవే నుంచి దోమకొండ వైపు వెళ్లే బస్టాండ్‌లో లైట్స్ లేనందున దోమకొండ, బీబీపేట, దుబ్బాక మండలాలతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన చౌరస్తా అయిన బీటీఎస్‌లో లైట్స్ లేకపోవడంతో అక్కడ రాత్రి మహిళలు, వృద్ధులు భయానికి గురౌతున్నారని, దూర ప్రాంతాలైన నిజామాబాద్, హైదరాబాద్, కామారెడ్డి వైపు నుంచి వచ్చి వెళ్లే ప్రయాణికులు ఈ బీటీఎస్ చౌరస్తా నుంచి రాకపోకలు సాగిస్తుంటారని, బీటీఎస్ చౌరస్తాలో వద్ద గతంలో కిరాణా దుకాణం ఉండేదని అందువలన అక్కడ రాత్రి పూట లైట్స్ ఉండేవాని దానిని గత నెల కొన్ని రోజుల క్రితం తీసివేశారని, బీటీఎస్ చౌరస్తాలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ సాయిలు మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ అధ్యక్షుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందజేయాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



అమ్రాద్‌లో గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



అనంతగిరిలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ అంకిత్..



బోధన్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి

ఆర్మూర్‌రూరల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులు అర్హులైన వారికే అందజేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పంచాయతీ అధికారులు సూచించారు. వ్యవసాయ భూమిలేని పేదలు, పెన్షన్ లేని కుటుంబాలకు కాకుండా ఇష్టరాజ్యంగా లబ్ధిదారులను ఎంపిక చేయవద్దన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులకు మాత్రమే తక్షణమే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో లబ్ధిదారుల నుంచి పలు దరఖాస్తులను స్వీకరించారు. నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రజలు అధికారులను కోరారు. గ్రామసభకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి హాజరయ్యారు.

మాక్లూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం చేపట్టిన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని అమ్రాద్ గ్రామంలోని గ్రామసభలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నిరుపేదలు మాట్లాడుతూ తమకు ఇంటి స్థలం కాని, భూములు కాని లేవని, భూములు ఉండి ఇళ్లు ఉన్న వారికి ఎంపిక చేశారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారుల ఆస్తుల వివరాలను పొందుపర్చి అనర్హులైన నిరుపేదలకు ఎంపిక చేయాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. అభంగపట్నం, అబ్బాపూర్(ఎం), గాంధీనగర్, ఆశాజ్యోతి కాలనీ, అనంతగిరి, బినోల, హన్మాన్‌ఫారం, లింగాపూర్, ఫతేనగర్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. అనంతగిరిలో జరిగిన గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ అంకిత్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలలో పలువురు తమకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రైతు భరోసా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మల్లికార్జున్, తహసీల్దార్ , ఎంపీడీఓ ఉన్నారు.

వేల్పూర్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని అంక్సాపూర్, కోమన్‌పల్లి, కొత్తపల్లి, అమీనాపూర్, లక్కోర, అక్లూర్, పడిగెల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. లక్కోరలో ప్రత్యేక అధికారిణి భారతి అంక్సాపూర్‌లో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో బాలకిషన్, ఏపీవో సాయిలు, పడిగెలలో ఆర్‌ఐ గోపాల్‌లు సభలను ప్రారంభించారు. రైతూ భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వాటిని గ్రామసభలలో వివరించి అర్హత గల వారిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్వాతి,శృతి,ఆయాగ్రామాల కార్యదర్శులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండల కేంద్రంతో పాటు తాళ్లరాంపూర్, బట్టాపూర్ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను గ్రామసభలో వినిపించారు.ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,ఎంపీవో,డీటీ, డీఎల్‌పీవో, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామాల్లోని ప్రజలు పాల్గొన్నారు.

మెండోర: అర్హులందరికి రేషన్‌కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. మంగళవారం మెండోర, బుస్సాపూర్, సావెల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై గ్రామసభలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఆర్‌ఐ వేణుగోపాల చారి, ఏఈవో సంధ్యారాణి, ఏపీవో అశోక్, సెక్రెటరీ రాజ్‌కుమార్, చిరంజీవి, రాకేష్, సతీష్, గంగాదర్, పుష్ప, సాయన్న, అంగన్‌వాడి టీచర్‌లు, ఆశకార్యకర్తలు, గ్రామప్రజలు,పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం వాడివేడిగా కొనసాగాయి. కోటగిరి మండలంలో ఎక్లాస్‌పూర్, లింగాపూర్, యాద్గార్‌పూర్, పోతంగల్ మండలంలో చేతన్‌నగర్, దోమలెడ్గి, కొడిచర్ల, కొల్లూర్ గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి. ఎక్లాస్‌పూర్‌లో తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ. అర్హులైన ప్రతీఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికపై కొందరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూమి లేక ప్రతీ ఒక్కరికి ఉపాధిహామీ కూలీ పనితో సంబంధం లేకుండా ఆత్మీయ భరోసా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో పాల్గొన్నారు.

రుద్రూర్: రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్), సిద్ధాపూర్, బొప్పాపూర్ గ్రామాలల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలపై అధికారులు వివరించారు. అంబం(ఆర్) గ్రామంలో కొందరు లబ్ధిదారులకు జాబితాలో పేర్లు రాలేవని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సంతోష్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు నిరాశ చెందొద్దని, జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ భారతి, ఏఓ సాయికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

మోస్రా: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామసభలో గ్రామస్తులు, యువకులు, అధికారులను తప్పులుగా సర్వే చేశారని, అర్హులను గుర్తించలేక



కమ్మర్‌పల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజా శ్రీనివాస్

విఫలం అయ్యారన్నారు.ఉపాధి కూలీల విషయంలో సైతం తప్పులు జరిగాయని లబ్ధిదారులు ఆరోపణలు చేశారు. ఈసందర్భంగా అధికారులు ప్రజా పాలన దరఖాస్తులు చూపించి మళ్లీ దరఖాస్తు చేసుకుంటే నిజమైన లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేష్ రాథోడ్, తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపిఓ సురేష్,గ్రామపంచాయతీ సిబ్బంది, ఆయాకార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని వార్డు నం 1 తోపాటు పలు వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, డీఈ విఘ్నేష్, కౌన్సిలర్‌లతో పాటు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.బోధన్ మండలంతో పాటు సాలూర మండలాల్లో పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. పెగడాపల్లి, తదితరల గ్రా మాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీడెలిగేట్ గంగాశంకర్,మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, రవి, సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ముప్కాల్:బాల్కొండ నియోజకవర్గంలో మంగళవారం నుంచి ప్రారంభమైన గ్రామసభల తీరును బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గంలోని తహసీల్దార్‌లను అడిగితెలుసుకున్నారు. మండలాల వారీగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ జాబితాను భీమ్‌గల్ 125,ఏర్గట్ల 25,మెండోర16,బాల్కొండ73,వేల్పూర్28, ముప్కాల్ 24ఉన్నట్టు వారు తెలిపారు.

ముప్కాల్: ముప్కాల్ మండలంలోని నాగంపేట్, కొత్తపల్లి, వేంపల్లి గ్రామాల్లో, బాల్కొండ మండలంలోని వన్నెల్(బి), శ్రీరాంపూర్, చిట్టాపూర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచా యతీ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారందరికి అందుతాయని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్‌లో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తిమ్మాపూర్ జీపీ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించి రైతు భరోసా, ఆహారభద్రత,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుకై ఆయన నిలదీశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి.శ్రీని వాస్, తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీవో,ఎంపీవో శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.సుజాత, ఏవో, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్రప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమపథకాల జాబితాలో తమపేర్లు రాలేదని, అర్హులమైన తాము పలుమార్లు దరఖాస్తులు చేసుకుంటే పేర్లు కనిపించడంలేదని గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అధికారులను నిలదీశారు. మంగళవారం మండలంలోని కమ్మర్‌పల్లి, నాగాపూర్, కోనాసముందర్, నర్సాపూర్, చౌట్‌పల్లి అమీర్‌నగర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్తరేషన్ కా ర్డులు, ఇందిరమ్మ ఇళ్లపథకాలపై గ్రామసభలు నిర్వహించారు.మాజీ ఎంపీ టీసీ సుధాకర్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడపల్లి:మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు మంగళవారం రసాభాసగా కొనసాగాయి. ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి, మంగల్‌పాడ్, అంబం, ఏఆర్పీ క్యాంపు, జంలం, జైతాపూర్ గ్రామాలలో గ్రామసభలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు జ్యోతి, శ్రీహరి, సూపర్ ఇండెంట్ సుమలత, సీనియర్ అసిస్టెంట్ ఆలియా బేగం,తదితరులు ఉన్నారు.

అర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ప్రజాపాలన వారు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా 23వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలని వార్డుసభలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ గజానన్, కౌన్సిలర్, సీపీవో, రెవెన్యూ అధికారిణి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండలంలో ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం వాడివేడిగా కొనసాగాయి. రెంజల్ మండలంలోని అంబేద్కర్ నగర్, బాగేపల్లి, దండిగుట్ట, బోర్గాం గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్, ఎంపీడీఓ జాదవ్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఐకేపి ఏపీఎం చిన్నయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆయా గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్:మండలంలోని అన్నారం, సిర్పూర్, గాదేపల్లి, గంగాసరం, మారంపల్లి, చిన్నయానం గ్రామాలలో గ్రామసభలు జరిగాయి. గాదేపల్లి గ్రామంలో తప్ప మిగతా గ్రామాల్లో సభలు సాఫీగా సాగాయి.గాదేపల్లి గ్రామంలో గ్రామ సభలో అధికారులు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డుల లిస్టు చదువుకుంటు గ్రామస్థులు అర్హులైన వారికి కాకుండా భూమి కలిగిన వారికి పథకాలు మంజూరయ్యాయని అధికారులపై మండిపడ్డారు.ఆయాపథకాలకు సంబంధించిన లిస్టు ను వ్యతిరేకిస్తూ అధికారులు వినతిపత్రాన్ని అందజేశారు.

భీమ్‌గల్/భీమ్‌గల్‌రూరల్: రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు రాకపోవడంతో పాటు రైతు బరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో తమ పేర్లు లేకపోవ డంలో చేంగల్ గ్రామస్థులు మంగళవారం గ్రామ సభలో అధికారులను నిలదీ శారు. తమ గ్రామంలో గ్రామసభ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేయడంతో అధికారులు సముదాయించి పథకాలు అర్హులకు అందరికి అందిస్తామని జాబితాలో పేర్లు రానివారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో గ్రామస్థులను శాంతించారు. మండలంలో పల్లి కొండ, లింగాపూర్, గోనుగొప్పుల, సంతోష్‌నగర్‌తాండా, పీకేతాండా, దేవక్కపేట, తాళ్లపల్లి ఇలాండా లో గ్రామసభలో అధికారులు ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్ర మంలో ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్, తహ సీల్దార్, ఎంపీవో,డిప్యూటీ తహసీల్దార్, సూపరిండెంట్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు స్వామి, నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంత్‌రావు, నాయకులు కన్నె సురేందర్,మహేష్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: అర్హులకు కాకుండా అనార్హులకే ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు వచ్చాయని మంగళవారం వివిధ గ్రామాల్లో గ్రామ సభల్లో అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బాలనగర్, గన్యాతాండా,పుప్పాలపల్లి,మాదాపూర్, నల్లగుట్టతాండా, వివేక్‌నగర్‌తాండా, సికింద్రా పూర్, చందమియాబాగ్‌తాండా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిం చారు. సికింద్రాపూర్‌లోమాజీఎంపీపీకె.అనంత్‌రెడ్డి, గ్రామప్రత్యేక అధికారి సురేందర్ వర్మ, ఎంపీడీవో, ఏపీఎం రవీంధర్‌రెడ్డి, ఏపీవో, గ్రామస్థులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్



కుర్నాపల్లి గ్రామ సభలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య

పోస్టుమన్ ఆత్మహత్యాయత్నం

అర్మూర్‌రూరల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రానికి చెందిన పోస్టుమన్ రవీందర్ సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. రవీందర్ నిజామాబాద్‌లోని తపాల శాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. తపాలశాఖ ఆధ్వర్యంలో ఉన్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ అకౌంట్స్ చేయించాలని అధికారులు తనను వేధిస్తున్నారని వారి వేధింపులు భరిం చలేక ఆత్మహత్యా చేసుకుంటున్నానని రవీందర్ చేసిన వీడియో కలకలం రేపింది. సోమవారం ఆలూర్ పురుగుల మందు తాగగా గమనించిన స్థానికులు కుటుం బసభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఆర్మూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రవీందర్ ఐసీయూలో చికిత్స పొందుతున్నట్టు గ్రామస్థులు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు విద్యార్థి ఎంపిక

ముప్కాల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థిని నవనీత రాష్ట్రస్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌సీఈఆర్ టీ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంగ్ల ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నవనీతను రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపిక చేసినట్టు తెలిపారు. విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన శ్రీనివాస్‌రాజ్‌ను, విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి, జనవరి21(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జక్రాన్‌పల్లిలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నిజామాబాద్‌రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్ పంపిణీ చేశారు. జక్రాన్‌పల్లికి చెందిన షేక్ ఉన్నిసాకు రూ.50వేలు, అంకుర్ వినయ్‌కు రూ.8వేల, గన్న నవ్యకు రూ.18వేలు, నవీద్‌కు రూ.5వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అక్బర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, మండల ప్రధానకార్యదర్శి వసంత్‌రావు, కాంగ్రెస్ నాయకులు డిష్‌రాజు, అర్వింద్‌గౌడ్, ప్రశాంత్‌కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్:మండలంలోని దేవక్కపేట్ గ్రామంలో లాకావత్ గోప్యానాయక్‌కు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.52వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిలు అందజేశారు. చెక్కును మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుపతి, మాలవత్ రవి, శ్రావణ్, అజయ్, మోహన్, రవీందర్ పాల్గొన్నారు.

కొడిచర్లలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం



కొడిచర్లలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన దృశ్యం

కోటగిరి, జనవరి 21(ఆంధ్రజ్యోతి):పోతంగల్ మండలంలోని కొడిచర్ల ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిఆయిల్, కాపర్ కాయిల్‌లను దొంగిలించారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏఈ యోగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు.

మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



నవీపేట పీఎస్‌లో ఫిర్యాదు అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

నవీపేట్,జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేష్ నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన విలేకరుల సమావేశంలో పసుల రాంమూర్తి ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, ప్రసాద్, నర్సింలు తదితరులు ఉన్నారు.

శెట్‌పల్లి మాజీ ఉపసర్పంచ్‌కు పరామర్శ

మోర్తాడ్,, జనవరి21(ఆంధ్రజ్యోతి):మండలంలోని శెట్‌పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ లింబాన్నను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళ వారం పరామర్శించారు. లింబాన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనకు ధైర్యం చెప్పి అవసరమైతే చికిత్స కోసం సహకరిస్తానని అన్నారు. ఆయన వెంట నవీన్ రెడ్డి, మాజీసర్పంచ్ సంతోష్‌రెడ్డి, మాజీఎంపీటీసీ శ్రీనివాస్‌లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే

ముప్కాల్, జనవరి21(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన ముత్తెన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోట్రోకాల్ వివాదం

ఆర్మూర్‌టౌన్, జనవరి21(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 3వార్డు బీజేపీ నాయకులు ప్రోటోకాల్ విషయం వివాదం నెలకొంది. మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు ఫ్లెక్సీలలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఫోటో లేకపో వడంతో ప్రోట్రోకాల్ విషయం పలువురు బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ ఫ్లెక్సీలను ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పెట్టడంతో వివాదం సద్దుమనిగింది.

సంక్షేమ పథకాలను బహిష్కరించడం సరికాదు

వేల్పూర్, జనవరి21(ఆంధ్రజ్యోతి): బాధ్యత గల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ సథకాలను బహిష్కరించడం సరికాదని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తూ పత్రిక ముఖంగా తెలియజేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సమయం ఇవ్వని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గ ప్రతినిధిగా మీకు కొనసాగే అర్హత లేని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్‌గౌడ్, రాజేంధర్, రమణ, గౌరాయి నరేంధర్, మల్లేష్, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి



హారతి ఇస్తున్న పండితులు

కాలభైరవ స్వామి ఆలయంలో..

వైభవంగా సింధూర పూజలు

● భక్తులతో కిటకిటలాడిన ఆలయం

రామారెడ్డి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసి దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాలభైరవస్వామి ఆలయంలో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో పురోహితులు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్ఛరణలతో పాలాభిషేకం, సింధూర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా భక్తులు హాజరైమొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చేలా కొందరు వివిధరకాల పూజలు నిర్వహించారు. భక్తులు దండా రూపంలో రూ.8,644లను, కామారెడ్డి జిల్లా కేంద్రం, వివిధ మండలాల నుంచి కొందరు మొక్కిన కోరికలు తీరాలని కోరుతూ 10-15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి పాదయాత్రతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించారు. అనంతరం శనేశ్వర, నాగేదవత, శివాలయం, నవగ్రహాల గుడి దేవుళ్లకు మొక్కులు మొక్కి పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయం వెనుక ఆవరణలోగల బావి నీటితో స్నానాలు చేసి తడి బట్టలతో భైరవుని గర్భగుడిలో తడి పూజలు నిర్వహించారు. ఒక్కొక్కరు ఒక్కోలా భక్తులు హాజరై కట్న కానుకలు సమర్పించారు. ఈసందర్భంగా కామారెడ్డితోపాటు వివిధ జిల్లాల భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్ల ప్రభురాంచంద్రం గుప్తా, ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ దోమకొండ శ్రీనివాస్‌గుప్తా, తదితరులున్నారు.



ఫోకస్

● సాగులో 4లక్షల 51వేల 662 ఎకరాలు
● వరి సాగుకే మొగ్గు చూపుతున్నరైతులు
● జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల 72వేల 619 ఎకరాల్లో సాగైన పంట
● ఎస్సారెస్పీలో తగ్గుతున్న నీటిమట్టాలు

పెరుగుతున్న పంటల సాగు

నిజామాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో సాగు గణనీయంగా పెరుగుతోంది. వరితో పాటు ఆరుతడి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ప్రాజెక్టులు, చెరువుల్లో నీళ్లు ఉండటం, భూగర్భజలాలు ఎక్కువగా ఉండటంతో రైతులు సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఆర్మూర్ డివిజన్‌లో ఆరుతడి పంటల సాగు ఎక్కువగా చేస్తుండగా బోధన్, నిజామాబాద్ డివిజన్ పరిధిలో వరి సాగు ఎక్కువగా చేశారు. బోర్లు, ప్రాజెక్టుల కింద ఎక్కువ మొత్తంలో పంటలను వేయడంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. వ్యవసాయానికి ప్రతీరోజు 3మిలియన్ల యూనిట్ల వరకు వినియోగిస్తున్నారు. పంటల సాగు ఎక్కువ కావడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి వినియోగం కూడా ఎక్కువైంది. కేవలం 25 రోజుల్లోనే 23 టీఎంసీల నీటిని పంటలకు విని యోగించారు. ఏప్రిల్ మొదటివారం వరకు పంటలకు సాగునీటిని అందించే విధంగా అధికారులు ఆన్ ఆఫ్ పద్దతిలో నీటి విడుదల కొనసాగిస్తున్నారు.

● గత యాసంగిని మించిన సాగు విస్తీర్ణం

జిల్లాలో జనవరి మూడోవారం పూర్తవుతున్నా ఇంకా కొనసాగుతోంది. ఆర్మూర్ డివిజన్‌లో మూడో పంటగా వరితోపాటు నువ్వులు, సజ్జలు, ఇతర పంటలను వేస్తున్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 5లక్షల 18వేల 119 ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయగా.. ఇప్పటివరకు 4లక్షల 51వేల 662 ఎకరాల్లో సాగైంది. నిర్ణయించిన లక్ష్యంలో 92శాతం పంటల సాగు చేశారు. జిల్లాలో ఈ యాసంగిలో 4లక్షల 19వేల 486 ఎకరాల్లో వరిసాగు చేస్తారని అంచనా వేయగాఇప్పటివరకు 3లక్షల72వేల619 ఎకరాల్లో పంటను వేశారు. ఇంకా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని పలు మండలాల పరిధిలో వరి నాట్లను కొనసాగిస్తున్నారు. వీటితోపాటు ఆరు తడి పంటలను వేస్తున్నారు. బోధన్, నిజామాబాద్ డివిజన్ పరిధిలో వరి సాగును పూర్తిచేశారు. ఎక్కువ మంది రైతులు వరి పంటను వేశారు. ఆరుతడి పంటల కంటే వరిసాగుకే మొగ్గు చూపారు. జిల్లాలో మొక్కజొన్న 24,465 ఎకరాల్లో వేశారు. శనగలు 16,542 ఎకరాల్లో, ఎర్రజొన్న 31,048 ఎకరాల్లో వేశారు. ఇవే కాకుండా ఇతర పంటలు సాగు చే శారు. ఆరుతడి పంటలను తగ్గిస్తున్న రైతులు ఎక్కువ మొత్తంలో వరిసాగు ను చేశారు. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ఇస్తుండటంతో ఎక్కువ మొ త్తంలో ఈ పంటను వేస్తున్నారు. సమయం దాటిపోతున్నా ఇంకా కొన్నిచోట్ల వరినాట్లను కొనసాగిస్తున్నారు. జిల్లాలో సాగు విస్తీర్ణం పెరగడంతో విద్యుత్ సరఫరాను కూడా ఎక్కువ మొత్తంలో అందిస్తున్నారు. జిల్లాలో సరాసరి ప్రతీరోజు 9మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతోంది. దీనిలో వ్యవసాయానికే 3 మిలియన్‌ల నుంచి మూడున్నర మిలియన్‌ల వరకు వినియోగిస్తున్నారు. జిల్లాలో లక్షా 75వేలకు పైగా పంప్‌సెట్‌లు ఉండటంతో ఎక్కువమంది రైతులు బోర్లను వినియోగిస్తున్నారు. వరికి ఎక్కువ మొత్తంలో నీటిని వాడుతున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా పగటి పూటనే 3 ఫేజ్ కరెంటు సరఫరా చేస్తున్నారు.

● ఎస్సారెస్పీలో తగ్గుతున్న నీటి మట్టాలు

యాసంగి సాగుకు నీటిని విడుదల చేయడంతో ఎస్సారెస్పీలో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. ప్రాజెక్టు పరిధిలోని నాలుగు జిల్లాల ఆయకట్టుకు నీటిని అందిస్తున్నారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో కాకతీయ కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. ఎల్ఎండీ ఎగువన ఉన్న పంటలకు ఈ నీటిని అందిస్తున్నారు. కాకతీయ కాలువ పరిధిలోని ఎక్కువ మొత్తంలో సాగుకు అందిస్తున్నారు. ఎల్ఎండీ ఎగువన నాల్గున్నర లక్షల ఎకరాలకు కాకతీయ కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేస్తున్నారు. ఇవేకాకుండా గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లాలోని ఆయకట్టుకు నీటిని అందిస్తున్నారు. చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డితో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా నీటిని అందిస్తున్నారు. లక్ష్మీ కాలువ ద్వారా బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని ఆయకట్టుకు నీటిని అందిస్తున్నారు. సరస్వతి కాలువ ద్వారా నిర్మల్ జిల్లాలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇవేకాకుండా వరద కాలువ ద్వారా మిడ్ మానేరుతో పాటు కాలువ వెంట ఉండే రైతుల కోసం నీటి విడుదల కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టులో గత నెల 25న యాసంగి సాగుకు నీటి విడుదల చేసే సమయంలో 80 టీఎంసీల నీళ్లు ఉండగా ప్రస్తుతం 56 టీఎంసీలకు చేరింది. కేవలం 25 రోజుల్లోనే 24 టీఎంసీల నీటిని ఆయకట్టుకు అందించారు. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గాను 1083.90 అడుగుల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులో 56.308 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టు నుంచి ఆన్ ఆఫ్ పద్ధతిలో ఏప్రిల్ మొదటి వారం వరకు పంటల సాగుకు నీళ్లు అందించనున్నారు. జిల్లాలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. జిల్లాలో వరిసాగు ఇంకా కొనసాగుతుందని అన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆరుతడి పంటలను కూడా వేస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లను చేశామని తెలిపారు.

గుత్ప లిఫ్ట్ పనులను పూర్తిచేసి

రైతులకు నీరందించాలి

● ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జక్రాన్‌పల్లి, జనవరి21 (ఆంధ్రజ్యోతి): ఆగిన గుత్ప లిఫ్ట్ పనులను ఫిబ్రవరి మొదటి వారంలోగా పనులను పూర్తి చేసి జక్రాన్‌పల్లి మండల రైతాంగానికి పంటలను సాగునీరు అందించాలని, ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జక్రాన్‌పల్లి మండలానికి సాగునీరు అందించే గుత్ప వద్ద ఆగిపోయిన లిఫ్ట్ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్మాయికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ లిఫ్ట్ నిర్మాణానికి రూ.24కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో రూ.11కోట్ల పనులను 80శాతం పైప్‌లైన్ పనులు పూర్తి చేశారన్నారు. మునిపల్లి, లక్ష్మాపూర్, నారాయణ, అర్గుల్, జక్రాన్‌పల్లి గ్రామాల రైతాంగానికి పంటకు సాగునీరు అందించేందుకు కిలోమీటర్‌న్నర వరకు ఈ లిఫ్ట్ పైప్‌లైన్ పనులు నిలిచిపోయాయన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది పూర్తయినప్పటికీ ఈ లిఫ్ట్ పనులను పూర్తి చేయలేదని, ఈ లిఫ్ట్ ద్వారా రైతాంగానికి ఇప్పటివరకు చుక్కనీరు అందించలేదన్నారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు 10రోజుల సమయం ఇస్తున్నామని, లిఫ్ట్ పనులు పూర్తి చేసి ఐదు గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కిసాన్ సంఘ్, బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి.తిరుపతిరెడ్డి, గుత్ప లిఫ్ట్ సాధన కమిటీ చైర్మన్, బీజేపీ నాయకుడు వాకిల్ గంగారెడ్డి, డిచ్‌పల్లి మాజీఎంపీపీ గద్దె భూమన్న, బీజేపీ నాయకులు క్యాతం రాజారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల కోసం పడిగాపులు!

● గ్రామసభల్లో తహసీల్దార్లు
● స్లాట్‌బుక్ చేసి నష్టపోతున్న ప్రజలు

నసురుల్లాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలో బొమ్మన్‌దేవపల్లి, హాజీపూర్, అంకోల్, దుర్కి గ్రామాలలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా అధికారులందరూ గ్రామసభల చుట్టూ తిరుగుతూ ఉంటే రిజిస్ట్రేషన్‌ల కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. మండలకేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుంచి ప్రజలు తహసీల్దార్ కోసం ఎదురు చూశారు. సంబంధిత తహసీల్దార్ మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసభలో పాల్గొని వచ్చేవరకు ఆయన కోసం ఎదురు చూశారు. ముందస్తు స్లాట్ బుక్ చేసుకున్నా కూడా అధికారుల నిర్లక్ష్యానికి తాము తీవ్రంగా నష్టపోతున్నా మని ప్రజలు వాపోయారు.

జర దేఖో!!



తహసీల్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు



బోర్గాం చౌరస్తా నుంచి పాదయాత్ర చేస్తూ వస్తున్న ఆశావర్కర్లు

డిమాండ్ల సాధన కోసం

ఆశాల మహాపాదయాత్ర

● ఆశాలకు రూ.18వేల వేతనం నిర్ణయించకుంటే సమ్మెకు సిద్ధం
● ఎన్నికల హామీలను నెరవేర్చాలని సంఘ నేతల డిమాండ్

సుభాష్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు మంగళవారం మహా పాదయాత్ర చేపట్టారు. జిల్లాకేంద్రంలోని బోర్గాం చౌరస్తా నుంచి పూలాంగ్ చౌరస్తా మీదుగా ధర్నా చౌక్ వరకు వేలాదిమంది ఆశాకార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆశావర్కర్లకు రూ.18వేల వేతనాన్ని నిర్ణయించాలని, ప్రమోషన్లు, పీఎఫ్, ఈఎస్ఐతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీని వేసి ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చి ప్రస్తుతం ఆశావర్కర్లను పట్టించుకోవడం లేదని అన్నారు. హామీలను అమలు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు సిర్పలింగం, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, మెడికల్ అసోసియేషన్ జిల్లా నాయకులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, సంపత్, శ్రీనివాస్, విఘ్నేష్, రేణుక, బాలామణి, తదితరులు పాల్గొన్నారు.

ఆశ.. నిరాశగానే!

ఆంధ్రజ్యోతి పరిశీలన



హైలెవల్ వంతెన నిర్మాణం కోసం వేసిన పిల్లర్లు

● ఏడాది గడిచినా ముందుకు సాగని పంచాయతీ తీర్మానం పనులు
● పిల్లర్లకే పరిమితమైన సింగీతం వంతెన నిర్మాణం
● వంతెన నిర్మాణానికి నిధుల కొరత
● ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గాంధారి, వెల్లుట్ల, వెంకటాపూర్ గ్రామాలకు వెళ్లే సౌకర్యం
● 16 నెలలు గడుస్తున్న ముందుకు సాగని పనులు

నిజాంసాగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): సింగీతం - వెల్లుట్ల రహదారిపై నిర్మాణం హైలెవల్ వంతెన పనులు 16నెలలు గడుస్తున్నా ముందుకు సాగడంలేదు. ఈ నిర్మాణం పనులకు ప్రభుత్వ నిధుల కొరతనా లేక కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ వంతెన నిర్మాణానికి 2023లో ఎస్‌డీఎఫ్ కిందట రూ.4కోట్ల 80లక్షలను మంజూరు చేసింది. అప్పట్లో ఆగస్టు 2023లో ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తిచేసింది. పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ సెప్టెంబరు 2023లో పనులకు శిలాఫలకాన్ని అప్పటి అధికారి పార్టీ ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన చేయించారు. అక్టోబరు 2023లో పనులు ప్రారంభించారు. 2నెలల పాటు చురుగ్గా కొనసాగిన వంతెన నిర్మాణం పనులు డిసెంబర్ 2023లో నిలిచిపోయాయి. మార్చి, ఏప్రిల్, మే నెలలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ వంతెన పిల్లర్ల నిర్మాణం చేసి నిర్మాణం పనులను నిలిపివేశారు. ఇప్పటికీ 16 నెలలు గడుస్తున్నా వంతెన నిర్మాణం పనులు కొనసాగటం లేకపోవడంతో సింగీతం వెల్లుట్ల గ్రామాల ప్రజలు నిరాశకు లోనవుతున్నారు. సింగీతం వాగుపై నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గాంధారి మండల కేంద్రానికి ఎల్లారెడ్డి మండల వెల్లుట్ల వెంకటాపూర్ గ్రామాలకు వెళ్లేందుకు అనువు గా ఉంటుంది. కానీ ఈ హైలెవల్ వంతెన నిర్మాణం పనులు పూర్తయ్యేది ఎన్నడోనని గ్రామాల ప్రజలు ఎదురు చూస్తూ ఉన్నారు. ప్రభుత్వం పాలక అధికార యంత్రాంగం మారిన పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఎన్నో ఏళ్ళుగా ఈ వంతెన నిర్మాణం కోసం ఎదురు చూసిన సింగీతం ప్రజలకు నిరాశ గానే మిగిలిపోయింది. తెలంగా ణ ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి అప్పట్లో నిధులు మంజూ రు చేసింది. కానీ ఏడాది కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హై లెవల్ వంతెన నిర్మాణానికి నిధులు సమకూర్చలేదనేది అంతు పట్టడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు సింగీతం హైలెవల్ వంతెన నిర్మాణం పనులు కొనసాగేటట్లు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



● 2023, సెప్టెంబరులో వంతెన నిర్మాణానికి వేసిన శిలాఫలకం ఇదే..



వంతెన నిర్మాణానికి అప్రాన్ నిర్మాణం చేపట్టింది ఇదే..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

● ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని అధ్యాపకుల ప్రచారం

ఆర్మూర్ రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులు చేరాలని కోరుతూ మంగళవారం ఆర్మూర్ మండలంలోని పిప్రి, మంథని, పెర్కిట్ గ్రామాలలో ఉన్నత పాఠశాలల్లో కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను కలిసి 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల్లోనే అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. కళాశాలల్లో ఉచితవిద్య, పాఠ్యపుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడంతోపాటు స్కాలర్‌షిప్ సౌకర్యం కూడా ఉందన్నారు. నాణ్యమైన విద్యబోధన చేయడానికి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని వారు వివరించారు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ సీటీ ఒకేషన్, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యబోధన చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయానంద్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవి, చంద్రశేఖర్, సురేష్, నరేష్, సుబాష్, సంతోష్, తదిరతులు పాల్గొన్నారు.



పిప్రి పాఠశాలలో ప్రచారం నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు

కామారెడ్డిని రూ. 6కోట్లతో అభివృద్ధి చేశాం..

(5వ పేజీ తరువాయి)

పనులు పూర్తిచేసి కామారెడ్డికి తాగునీటి సమస్య లేకుండా చేస్తాం. ఈ పథకం కింద మున్సిపల్ పరిధిలో 9 వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టనున్నాం. ఇప్పటికే మరో 9 వాటర్ ట్యాంక్‌లు ఉన్నాయి. వీటి మరమ్మతులు కూడా చేపడతాం. ప్రస్తుతం ఉన్న డెయిరీ కళాశాల వద్ద ఫిల్టర్‌బెడ్ కెపాసిటీని ఈ పథకం కింద పెంచనున్నాం. అమృత్ పథకం పూర్తయితే కామారెడ్డిలో తాగునీటి సమస్య ఉండదు.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి?

చైర్‌పర్సన్: కామారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను సిద్ధం చేశాం. రూ.25 కోట్లతో టుఫిడ్‌కో కింద ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాం. ఈ ప్రతిపాదనలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ పనులకు సంబంధించి టెండర్లు పూర్తికానున్నాయి. ఈ నిధులతో మున్సిపల్‌లోని ప్రతీ వార్డుకు రూ.25లక్షలు కేటాయించాం. రూ.9కోట్లతో ప్రస్తుతం ఉన్న ఇందిరాగాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, నిజాంసాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ చౌరస్తా, ఇందిరాచౌక్ వద్ద మూడు జంక్షన్‌ల నిర్మాణం, ఇంటింటికీ చెత్తసేకరణకు అదనంగా 29 స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్‌లను, జేసీబీ, కట్టర్‌మిషన్‌ల కోసం ప్రతిపాదించాం.

ఆంధ్రజ్యోతి: మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు ఇస్తున్నారా?

చైర్‌పర్సన్: మున్సిపల్ పరిధిలో శానిటేషన్, వాటర్‌వర్క్స్, కార్యాలయ సిబ్బంది కలుపుకొని సుమారు 500ల మంది ఉన్నారు. వీరందరికీ 4 సంవత్సరాల నుంచి ఈపీఎఫ్, ఈఎస్‌ఐ పెండింగ్‌లో ఉంటూ వచ్చాయి. వాటన్నింటిని రెండు రోజుల క్రితమే క్లియర్ చేశాం. అదేవిధంగా మూడు నెలలకు సంబంధించి కార్మికుల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ జీతాలను తాజాగా చెల్లించాం. అంతేకాకుండా మరో నాలుగు నెలల పాటు కార్మికులు జీతాల కోసం ఇబ్బందులు పడకుండా రూ.3.50 కోట్లు ముందుగానే సమకూర్చి ఉంచాం. జీతాల విషయంలో ఇబ్బందులు కలుగకుండా నెలనెల చెల్లించేందుకు కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: కామారెడ్డి మున్సిపల్ ఆదాయం ఎంతవరకు సమకూరుతోంది!?

చైర్‌పర్సన్: గతంలో మున్సిపాలిటీకి సంవత్సరానికి రూ.7.50 కోట్ల వరకు ఆదాయం సమకూరేది. తాను పదవి చేపట్టిన 9 నెలల్లోనే రూ.13 కోట్ల వరకు పన్నుల రూపంలో మున్సిపల్‌కు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నాం.



వెలగనూరు ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న కిరణ్మయి

అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు

● బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

నిజాంసాగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందించడంలో పక్షపాత వైఖరి అవలంభించరాదని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. నిజాంసాగర్ ఉమ్మడి మండలంలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. గ్రామసభలో భాగంగా అచ్చంపేట, నర్వమల్లూరు, వడ్డేపల్లి గ్రామాల్లో నిర్వహించారు. వెలగనూరు గ్రామంలో ప్రజాపాలన గ్రామసభల్లో సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు. గ్రామసభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించారు. వీటికి దరఖాస్తులు చేసుకుని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అర్హులైన ప్రభుత్వ పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ గ్రామసభలో పిట్లం, నిజాంసాగర్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, అరవింద్‌రెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీపతి, ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు చిత్రపటానికి క్షీరాభిషేకం



ఇందుప్రియ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్మిక సంఘ నాయకులు

కామారెడ్డి టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్మికసంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజనర్సు, జిల్లా కార్యదర్శి మహబూబ్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి బకాయిపడ్డ ఈపీఎఫ్, ఈఎస్‌ఐలతో పాటు అందరికీ మూడు నెలల జీతం చెల్లించారన్నారు. అనంతరం చైర్‌పర్సన్‌కు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ప్రభు, దీపక్, దీవెనమ్మ, శివరాజవ్వ, భూలక్ష్మీ, ఎల్లవ్వతో కార్మికులందరూ పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులపై దాడి

రాజంపేట, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని శేర్‌శంకర్‌తండాలో మంగళవారం అటవీశాఖాధికారులపై దాడిచేసినట్లు రేంజ్ అధికారి రమేష్ తెలిపారు. శేర్‌శంకర్ తండా సమీపంలో సేవాలాల్‌గుడి దగ్గర ఎల్లారెడ్డిపల్లి బీట్ రిజర్వ్ ఫారెస్ట్ క్యాంపు నెంబర్ 677 వద్ద కాట్రోత్‌సుభాష్ అనే వ్యక్తి ట్రాక్టర్‌తో అటవీ భూమిని దున్నుతుండగా సెక్షన్ అధికారి బాబా, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఫొటో తీయగా వారిని గమనించి ట్రాక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లాడు. దున్నిన ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా కొందరు గ్రామస్థులు కర్రలు, రాళ్లతో దాడికి వచ్చారని తెలిపారు. అక్కడినుంచి వెళ్లేందుకు ప్రయత్నించగా కాట్రోత్ సుభాష్, కాట్రోత్ సూర్య, కాట్రోత్ రవి, కాట్రోత్ భాస్కర్‌తో పాటు మరికొందరు వెంబడించి తిమ్మాయిపల్లి వద్ద అడ్డుకుని ఎఫ్‌బీవో సెల్‌ఫోన్ లాక్కొని ఫొటోలు డిలీట్ చేయడంతో పాటు చంపేస్తామని బెదిరించారని తెలిపారు. ఈ విషయంపై రాజంపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎఫ్‌ఆర్‌వో తెలిపారు.

నిలదీతల మధ్య కొనసాగిన గ్రామసభలు



గాంధారిలో గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

గాంధారి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): గాంధారి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పేర్లను ప్రస్తావించారు. ఎవరికైన అభ్యంతరం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇదివరకు వచ్చిన రైతుబీమా పథకంలో వెంచర్లకు, గుట్టలకు రైతుబంధు రాదని అధికారులు పేర్కొన్నారు. కేవలం కొంతమందికి రుణమాఫీ అయిందని మిగితావి ఎప్పుడు అవుతాయని గ్రామసభల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

గౌరారంలో రెండు పథకాలు బహిష్కరణ

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో రెండు పథకాలను గ్రామస్థులు బహిష్కరించారు. గౌరారం గ్రామంలో కూలీలు ఎక్కువ మంది ఉన్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు కేవలం 16 మందిని మాత్రమే ఎంపిక చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ సిబ్బంది ఇష్టారీతిన వివరాలు అందించడంతోనే అర్హులైన వారి పేర్లు రాలేదని అన్నారు. అదేవిధంగా రేషన్‌కార్డులు సైతం నిజమైన లబ్ధిదారులకు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరణ చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసాలకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించాలని రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలలో అవకతవకలను గుర్తించిన తర్వాతనే దరఖాస్తులు తీసుకోవాలని అంతవరకు ఆ రెండు పథకాలను బహిష్కరణ చేస్తున్నామని గ్రామస్థులు తెలిపారు.

నసురుల్లాబాద్: మండలంలోని దుర్కి, హాజీపూర్, అంకోల్, బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రేషన్‌కార్డులు రాని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. దీంతో బొమ్మన్‌దేవ్‌పల్లి, దుర్కి గ్రామాల్లో లబ్ధిదారులు అధికారులను నిలదీయడంతో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అక్కడి నుంచి జారుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వం పథకాల పేరిట సర్వే చేసిన రేషన్ కార్డుల జాబితాలో తమ పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచిత పథకాల పేరిట కాలయాపన చేస్తుందన్నారు. అంకోల్ గ్రామంలో గ్రామస్థులు అందరూ కలిసి గ్రామ సభను వాయిదా వేయాలని కోరగా అధికారులు గ్రామ స్థులను సముదాయించారు. అనంతరం అధికారులు ఆయా గ్రామాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్‌కార్డులు రాని వారి నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దయానంద్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: అన్నారం, కిష్టాపూర్, బరంగేడ్గి గ్రామాల్లో వివిధ పథకాలకు సంబంధించిన అధికారులను నిలదీశారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా తమ పేర్లు లిస్టులో ఎందుకు రాలేదని, పెద్దపెద్ద భూస్వాముల పేర్లు లిస్టులో ఎలా వచ్చాయని ప్రజలు



దుర్కిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సర్వే లిస్టులో తమ పేర్లు రాలేదని తమ ఇళ్లకు వచ్చి అధికా రులు సర్వే చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా తమకు అందడం లేదని కొందరు వాపోయారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో తమ పేర్లు రాలేదని తమకు డబ్బులు అందలేదని మరికొంత మంది అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రకాష్, మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని వదల్పర్తి, వెంకంపల్లి గ్రామాల్లోని గ్రామసభల్లో రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన జాబితాను అధికారులు చదివి వినిపించారు. దీంతో జాబితాలో చాలా మంది తమ పేర్లు లేవని పలువురు అధికారులను నిలదీశారు. దీంతో జాబితాలో పేర్లు లేని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి రత్నం, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఎస్సై మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ తెలిపారు. జుక్కల్ మండలంలోని బస్వాపూర్, పెద్దకొడప్‌గల్ మండలం చిన్న దేవీసింగ్ తండాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏజెసి మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఈ గ్రామ సభల్లో అర్హుల వివరాలు తెలిపి, ఇంకా అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇక పెద్ద కొడప్‌గల్, జుక్కల్ మండలాల పరిధిలో ఆయా గ్రామాల్లో గ్రామసభలు సజావుగా సాగాయి.

మద్నూర్: మండలంలో కొడచీర, మద్నూర్, మేనూర్, పెద్ద ఎక్లారా, పెద్ద శక్కర్గా, పెద్దతడుగూర్, శాఖాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా డీఎల్పీవో నాగరాజు హాజరయ్యారు. అదే విధంగా డోంగ్లి మండలంలో ధోతి, ఈలేగావ్ హసన్ టాక్లీ గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో ఎంపీడీవో రాణి,



ఎల్లారెడ్డిలో..

తహసీల్దార్ ముజీబ్ హాజరయ్యారు. ప్రజలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులను చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుల కోసం ఎంపికైన వారితో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని అధికా రులు వివరించారు.

లింగంపేట: మండలంలోని మెంగారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు స్వీకరించినట్లు తెలిపారు. లిస్టులో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నరెందర్ ఎంపీడీవో నరేష్ ఎంపీవో మలహరితో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ గ్రామస్థులు ఉన్నారు.

దోమకొండ: మండలంలోని రెండు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. లింగుపల్లి, సీతారాంపల్లి, గ్రామాల్లో సభలు నిర్వహించి పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలో ఆమోదం పొంది ఎంపిక చేశామని ఎంపీడీవో తెలిపారు.



మెంగారంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్‌రావు, బాలక్రిష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామసభలను అధికారులు నిర్వహించారు. ఎర్రపాడు, దేమికలాన్‌లో అర్హులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేవని అనర్హులకు మాత్రమే వచ్చాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రేషన్‌కార్డుల నిరంతర ప్రక్రియ దరఖాస్తు చేసుకోని వారు గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆర్డీవో రంగనాథ్‌రావు తెలిపారు.

బిచ్కుంద: మండలంలోని ఫత్లాపూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభల్లో అర్హులైన పేదలందరూ ఇందిరమ్మ ఇళ్ల కోసం రైతుభరోసా, ఆత్మీయభరోసా పథకాలన్నింటికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ లిస్టులో కొందరి పేర్లతో గ్రామసభ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ సురేష్ గ్రామసభలో ప్రజలు తెలిపిన సమస్యలపై విచారణ చేస్తామన్నారు.

రామారెడ్డి: మండలంలోని అన్నారం, బట్టుతండా, గిద్ద, గడుమని తండా, జగదాంబ తండాల్లో ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి నేతృత్వంలోని గ్రామసభలు కొనసాగాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.

ఎల్లారెడ్డి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో జరుగుతున్న వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకే సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరికైనా రేషన్ కార్డులు రైతు భరోసా వంటి పథకాలలో లబ్ధిదారుల పేర్లు లేకుంటే ప్రజాసభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంపీడీవో ప్రకాష్, గిర్దావార్ శ్రీనివాస్, ఏపీఎం ప్రసన్న రాణి, ఏపీవో వినోద్, కౌన్సిలర్ భూదేవి, తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుందలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు

మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డిటౌన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి):మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సింధూశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్‌కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్తతరహా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువలాభాలు ఇస్తామని మల్టీ మల్టీలెవల్ మార్కెటింగ్ మళ్లీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వలచేసి మోసం చేస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల కామారెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయమాటలతో ఆఫర్‌లు పెట్టి, ప్రజల నుంచి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి వారితో మరి కొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తు ఎంత ఎక్కువ మందినిసభ్యులుగా చేర్పిస్తే అంత అధికమొత్తంలో డబ్బులు తిరిగోస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టి కొత్తకొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్‌లోకి వస్తున్నారని తెలిపారు. మనకు ఎటువంటి సంబంధంలేని వ్యక్తులు ఆర్థిక ప్రయోజనం ఉరికే చేయరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. ఒకవేల మీరు జాగ్రత్తలను తీసుకున్న కూడా మోసపోయిన పక్షంలో ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీనంబర్‌కి గాని డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైం.జీవో.ఇన్‌ద్వారా కాని లేదా మీ సమీప పోలీసుస్టేషన్‌లోనైన వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదుచేయాలని సూచించారు.

పేదింటి యువతులకు ఆర్థిక సహాయం



డోంగ్లిలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు

మద్నూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : పేదింటి ఆడ పిల్లల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం డోంగ్లి మండల కేంద్రంలో షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. జనవరి 26న నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిఆరుల ఎంపిక జరిగిందని, వారికి రేషన్ కార్డులను, రైతు బంధు, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని సిర్పూర్, ధోతి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ శివాజీ పటేల్, మాజీ ఎంపీటీసీ దీన్‌దయాల్, యూనూస్, మాజీ సరపంచ్ శశాంక్ పటేల్, నాయకులు గజానంద్ పటేల్, తహసీల్దార్ రేణుకా చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ శిబిరం



పోస్టర్‌లను విడుదలచేస్తున్న కలెక్టర్,అధికారులు

కామారెడ్డిటౌన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి):వివిధరకాల వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అలిమ్ కో వారిచే పంపిణీచేయడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కేపీఎస్ గార్డెన్‌లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీకోసం ఎంపిక శిభిరాన్ని నిర్వహించారు.ఈ శిభిరాన్ని 572 మంది దివ్యాంగులు హజరయ్యారు. ఎంపిక చేయబడిన వారికి అలింకో వారు ఉపకరణాలను ఉచితంగా పంపిణీచేస్తారనితెలిపారు. అర్హత కలిగిన వారికి ఉపకరణాలు అందించాలని తెలిపారు. అనంతరం బేటిబచావో...బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి ప్రమీల, దోమకొండ, కామారెడ్డి సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

● నేడు దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వీకేపీ ఫంక్షన్ హాల్‌లో అలీం కో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు, పరికరాలు ఇచ్చేందుకు గుర్తింపు కార్యక్రమం ఉంటుందతని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజితారెడ్డి తెలిపారు. మార్కెట్ కమిటీలు నిర్వహించాల్సిన శిబిరం అనివార్య కార ణాల వల్ల వీకేపీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు గమ నించి సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఎల్లారెడ్డి,జనవరి21(ఆంధ్రజ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. ఆయనతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సజ్జన్‌పల్లిలో కాంగ్రెస్ నాయకుల పల్లెనిద్ర

లింగంపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి):మండలంలోని సజ్జన్‌పల్లిలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్రలో పాల్గొని గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తీరు పార్టీపై గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు అట్టెం శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు పల్లెనిద్ర చేసి గ్రామస్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిద్ధిరాములు, పోచయ్య, కిష్టయ్య, పర్వయ్య, అంజాగౌడ్, అశోక్, నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల వెల్లువ

● కామారెడ్డి పట్టణంలో 13 వార్డుల్లో ఆయా పథకాలకు దరఖాస్తులు
● సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులపై చైర్‌పర్సన్ ఆగ్రహం



ప్రజలతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డిటౌన్,జనవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో మంగళవారం నుంచి గ్రామ, వార్డు సభలను నిర్వహించి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కామారెడ్డి మున్సిపల్‌లో 13వార్డుల్లో అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. అయితే కామారెడ్డి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభల్లో సరైన సౌకర్యాలు కల్పించలేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ రెండో వార్డులో జరుగుతున్న వార్డు సభను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆ సభలో పాల్గొని దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టగా పలువురు ప్రజలు దరఖాస్తులకు సంబంధించి ఉన్న సందేహాలను తీర్చడంలో అధికారులు విఫలమయ్యారని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడంతో ప్రారంభానికి సంబంధించి అధికారులు కనీసం సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిలర్లు, వార్డు అధికారులతో ఏ విధంగా కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాలనేది చర్చించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న నమూనా పత్రాలు కొందరి వద్ద ఉండడంతో వార్డుసభకు హాజరైన ప్రజలు వాటిని తీసుకుని జిరాక్స్ సెంటర్ల వద్దకు పరుగులు పెట్టారు. ఒకేరోజు దరఖాస్తుకు అవకాశం ఇవ్వడం, నమూనాలను అందుబాటులో ఉంచకపోవడం, ఏఏ ఫారాలను అందించాలనేది అధికారులు స్పష్టంగా తెలుపకపోవడంతో ప్రజలు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఆయా పథకాలకు సంబంధించిన దరఖాస్తుఫారాల నమూనాలను అందుబాటులో ఉంచాలని చైర్‌పర్సన్ సూచించడంతో అప్పటికప్పుడు నమూనా పత్రాలను పలు వార్డులకు పంపిణీ చేశారు.

సీసీరోడ్లు ప్రారంభం

భిక్కనూరు,జనవరి21 (ఆంధ్రజ్యోతి):రామేశ్వర్‌పల్లి గ్రామంలో మంగళవారం సీసీ రోడ్లను గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - సంక్రాంతికి వస్తున్నాం
దర్శన్ - పుష్ప-2
ప్రియా 70 - డాకు మహారాజ్
ప్రియా 35 - గేమ్ చేంజర్

బాన్సువాడ

మహేశ్వరి - గేమ్ చేంజర్
వెంకటేశ్వర - డాకు మహారాజ్

చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190